ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :136 గురువారం మార్చి 12 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# మెదక్ జిల్లా తుప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ జూనియర్ అసిస్టెంట్ అక్రమ వసూళ్ల దందా

**మెదక్ జిల్లా తుప్రాన్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ జూనియర్ అసిస్టెంట్ అక్రమ వసూళ్లు,, ?దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం మెదక్ జిల్లా తుప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్నచిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి..అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరు మార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి...,,?**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మెదక్ జిల్లా తుప్రాన్):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగాసాధారణ సేవలకు కూడా లంచం తప్పదా ?కార్యాలయానికి వచ్చే ప్రజల మాటల్లోమార్కెట్ విలువ ధ్రువపత్రం, మ్యారేజ్ సర్టిఫికేట్ (ఇసి సిసి),పేరు మార్పు,పత్రాల్లో చిన్నతప్పిదాల సరిదిద్దింపులకి ఎంతో కొంత ముట్ట చెప్పాలి.. మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ జూనియర్ అసిస్టెంట్ కుఅన్నింటా 'చేతి'వాటమే..ఏ పని అయినా కొంత మొత్తాన్ని తప్పక ముట్టజెప్పాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. దస్త్రాన్ని బట్టి .10,000 పది వేల నుండి 20,000 ఇరవై వేల వరకు డిమాండ్ చేస్తున్నారని, కొంత క్లిష్టమైన రిజిస్ట్రేషన్లకు అయితే లక్షల్లో డిమాండ్ కూడా చేస్తున్న పరిస్థితి నెలకొన్నట్టు బాధితులు చెబుతున్నారు."? దళారులకు అడ్డాగా మెదక్ జిల్లా తూప్రాన్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వారిదే హవా.. కార్యాలయంలో దళారుల హవా అంతగా పెరిగిపోయి, వారి లేకుండా క్యూలైన్ కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దళారులే ఫైళ్లు తీసుకెళ్లి తెచ్చే పరిస్థితి ఉండడంతో, వారికి ఎవరూ అడ్డంకి చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది."ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే పై అధికారులు చూడరా? లేక వారికి కూడా వాటా ఉందా?" అని ప్రశ్నిస్తున్నారు. రోజుకో కొత్త ఆరోపణలు వినిపిస్తున్నా

ఇప్పటివరకు విభాగం లనుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది...ప్రజలు తక్షణ విచారణ, జరిపి అక్రమాలకు తెరదించాలి మెదక్ జిల్లా తూప్రాన్ ప్రజలు కోరుకోనేది ఒక్కటే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ సీనియర్ అసిస్టెంట్ సమక్షంలో జరుగుతున్న లంచాలు, దళారుల ఆధిపత్యంపై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని. నిజమైన సేవ కోసం వచ్చే సాధారణ ప్రజలు ఇలాంటి దౌర్జన్యాలకు గురికావొద్దని వారు










వేడుకుంటున్నారు. దళారుల అడ్డాగా మారిన మెదక్ జిల్లా తూప్రాన్ రిజిస్ట్రేషన్ కార్యాలయండ ప్రజల సమస్యలపై సంబంధిత శాఖ ఎప్పుడు స్పందించనుంది? వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్లనందు పదవతరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలుసమావేశం నిర్వహించి గౌరవ జిల్లాకలెక్టర్ విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ అందజేసిన పరీక్షా సామగ్రి కిట్ లను ముఖ్యఅతిధిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,స్థానికవార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,ఏఏపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి ప్రముఖులు అలక శ్రవణ్ కుమార్ రెడ్డి రాపోలు నవీన్ గార్ల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు పాఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తద్వారా పాఠశాలకు,పట్టణానికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి కోరారు ఌాజ సర్టిఫికెట్ తమ ఉజ్వల భవిష్యత్తుకు తొలిఅడుగు లాంటిదని అది విజయవంతంగా వేయాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అభిలషించారు విద్యార్థులు పాఠశాలతోగల 5సంవత్సరాల అనుబంధాన్ని పంచుకున్నారు అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అలరించాయి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు నరసింహారావు మాధవి నాగమణి ఎన్వి హఫ్రూన్ భానుమతి బికోజి వెంకట్ రెడ్డి రామ్మూర్తి బాలు జానయ్య ఎం యాదగిరి నగేష్ వినోద్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు


# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 11 మార్చ్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదివేల మంది కార్యకర్తల తో అంజన్న ఆశీర్వాద పాదయాత్ర చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారు అని తెలిపారు. కావున మార్చ్14 శనివారం ఉదయం 6 గంటలకు మహాశక్తి దేవాలయం,కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్రలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, సీనియర్ నాయకులు కోలనూరి ముత్తక్క, బత్తిని స్వామి, పండగ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, పినికాశి అనిల్, తుమ్మల పెల్లి కమలాకర్ రావు, పిల్లి గోపాల, కూన బోయిన పరుశురాములు, అంబటి ప్రసాద్, కూనవేణి అనిల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న శీనన్న





మనప్రజాప్రతినిధి//హైదరాబాద్:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామ వాసి పర్వతం ఇస్తారి కి హైదరాబాద్ సెక్రెటరీ ఆఫీసులో వర్క్ ఉండడంతో తక్షణమే ఫోన్ చేయడం జరిగింది .ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన శీనన్న వారికి అన్ని విధాలు సహాయ సహకారాలు అందజేయడం జరిగింది.

# రైతువేదిక....



అక్కన్నపేట మార్చి. మనప్రజాప్రతినిధి. 11:ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయంపై రైతులు మరియు శాస్త్రవేత్తల చర్చ గోష్టి కార్యక్రమం అక్కన్న పేట రైతువేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సహజ వ్యవసాయం పద్ధతులు, రసాయనాల వినియోగం తగ్గించడం,పంట మార్పిడి, నూనె గింజల పంటలు సాగు చేయడం,పంటల దిగుబడి పెంచడం, పచ్చి రొట్ట ఎరువులు వాడటం వంటి విషయాలపై జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి మరియు శాస్త్రవేత్తలు సంతోష్ కుమార్, సరిత,రమాదేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డివిజన్ అధికారి వీణ, వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా, వ్యవసాయ విస్తరణ అధికారులు సబిహ, శ్రీలత , ఆత్మ అధికారులు శ్రీనివాస్,మౌనిక , ఆత్మ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య, రైతులు పాల్గొన్నారు

# నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ



హుస్నాబాద్ మార్చి మన ప్రజాప్రతినిధి. 11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు, 2 స్ట్రాబెలర్స్( గడ్డిని కట్టకట్టే యంత్రాలు) వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22వ తేదీన నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాంత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్లు కంది తిరుపతి రెడ్డి, భోజనం నిర్మల,వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, మాజీసింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తి ఆర్థిక సహాయం అందజేత



మన ప్రజా ప్రతినిధి కొండపాక (కుకునూరు పల్లి)మండల్:తిప్పారం గ్రామానికి చెందిన ముద్దాపురం సాయిలు అనే వ్యక్తి ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఆకుల భద్రప్ప గాయపడిన వ్యక్తి ని పరామర్శించి వారిది నిరుపేద కుటుంబాం కావడం తొ వారి కుటుంబనికి 15000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసాల నవీన్ వార్డు సభ్యులు కానుగంటి సురేష్ పంచాయతీ సెక్రటరీ మమత, ముద్దాపురం కనకయ్య తుడుం ఎల్లం,కారోబార్ సాయికుమార్ ముద్దాపురం కర్ణాకర్, బోదాసు ఐలయ్య కోరే సాంబయ్య కోరే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితుల కోసం కవిత దీక్ష విరమణ



హైదరాబాద్, 11 మార్చి (మనప్రజాప్రతినిధి): ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన నిరవధిక దీక్షను విరమించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య నిమ్మరసం ఇచ్చి కవితతో పాటు ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్‌కు దీక్షను విరమింపజేశారు. వెలుగుమట్ల భూదాన్ భూమి సమస్యపై ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వెలుగుమట్లలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొత్తం 412 మందిని గుర్తించి పట్టాలు అందజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో దీక్షను విరమించినట్లు కవిత పేర్కొన్నారు. పట్టాలు పొందిన వారు త్వరలోనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. దీక్ష విరమణ సందర్భంగా కవిత మాట్లాడుతూ తమ పోరాటం పూర్తిగా ముగియలేదని, కేవలం విరామం మాత్రమే అని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆందోళనలు, మహిళల నిరసనల కారణంగానే ప్రభుత్వం స్పందించిందని కవిత పేర్కొన్నారు.

# గౌరవంగా మరణించే హక్కుపై సుప్రీం చారిత్రాత్మక తీర్పు...



న్యూఢిల్లీ, 11 మార్చి (మనప్రజాప్రతినిధి): గౌరవంగా మరణించే హక్కుపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. 13 సంవత్సరాలుగా జీవచ్ఛవంగా ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు అందిస్తున్న వైద్య సహాయాన్ని నిలిపివేయడానికి అతని తల్లిదండ్రులకు అనుమతి ఇచ్చింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ప్రకటించింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా గౌరవ మరణం అంశంపై కీలక చర్చకు దారితీసే అవకాశం ఉంది. హరీశ్ రాణా 13 సంవత్సరాల క్రితం భవనం పై నుంచి పడిపోవడంతో అతని మెదడుకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అతను స్పృహ లేకుండా పూర్తిగా ఇతరులపై ఆధారపడి జీవిస్తున్నాడు. ఈ కేసును విచారించిన ధర్మాసనం, ఇలాంటి పరిస్థితుల్లో చికిత్స కొనసాగించడం రోగి ప్రయోజనాలకు అనుకూలమా కాదా అనే అంశాన్ని పరిశీలించడం అత్యంత ముఖ్యమని పేర్కొంది. గత 13 సంవత్సరాలుగా అతని ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి లేదని వైద్య నివేదికలు స్పష్టం చేశాయని కోర్టు తెలిపింది. కోలుకునే అవకాశాలు కూడా లేవని వైద్యులు వెల్లడించడంతో చికిత్సను కొనసాగించడం వల్ల ప్రయోజనం ఉండదని ధర్మాసనం అభిప్రాయపడింది. చదువులో చురుకుగా ఉన్న యువకుడు ఇలా జీవచ్ఛవంగా మారడం బాధాకరమని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పైపుల ద్వారా అందించే పోషకాహారం కూడా వైద్య చికిత్సలో భాగమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వైద్యుల బృందం పరిశీలించి రోగి కోలుకునే అవకాశం లేదని నిర్ధారించిన పక్షంలో లైఫ్ సపోర్ట్‌తో పాటు పోషకాహారాన్ని కూడా నిలిపివేయవచ్చని ఈ తీర్పుతో స్పష్టత వచ్చింది. ఈ తీర్పు గౌరవ మరణం హక్కుపై న్యాయపరమైన చర్చలకు కొత్త దారులు చూపించనుంది.

# కూడవెల్లి పాఠశాలలో వినూత్న కార్యక్రమం




మనప్రజాప్రతినిధి//మార్చ్ 11:సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం కూడవెల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం (11-03-2026) స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5వ తరగతి విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలను పోషిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మ సాత్విక జిల్లా కలెక్టర్‌గా, సాదుల సాత్విక్ జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ)గా, ఎనగంటి హర్షవర్ధన్ మండల విద్యాధికారి (ఎం ఈ ఓ)గా, సాదుల సాహిత్య ప్రధా నోపాధ్యాయురాలిగా, చరణ్ పీఈటీగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే లాస్య, ప్రణవి, మనోజ్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు, ఉపసర్పంచ్ ఎమ్మ స్వామి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే చిన్నప్పటి నుంచే చదువుపై శ్రద్ధ చూపాలని, తల్లిదండ్రులు మరియు గురువుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐ. గీతాదేవి, పంచాయతీ సెక్రటరీ శ్వేతతో పాటు ఇతరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తమ అనుభూతులు, ఆలోచనలను ఉపాధ్యాయులు మరియు సహ విద్యార్థులతో ఆనందంగా పంచుకున్నారు.

# స్వపరిపాలన దినోత్సవం ఘనంగా



మనప్రజాప్రతినిధి//మార్చ్ 11):సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం కూడవెల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం (11-03-2026) స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5వ తరగతి విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలను పోషిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మ సాత్విక జిల్లా కలెక్టర్‌గా, సాదుల సాత్విక్ జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ)గా, ఎనగంటి హర్షవర్ధన్ మండల విద్యాధికారి (ఎం ఈ ఓ)గా, సాదుల సాహిత్య ప్రధానోపాధ్యాయురాలిగా, చరణ్ పీఈటీగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే లాస్య, ప్రణవి, మనోజ్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు, ఉపసర్పంచ్ ఎమ్మ స్వామి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే చిన్నప్పటి నుంచే చదువుపై శ్రద్ధ చూపాలని, తల్లిదండ్రులు మరియు గురువుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐ. గీతాదేవి, పంచాయతీ సెక్రటరీ శ్వేతతో పాటు ఇతరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తమ అనుభూతులు, ఆలోచనలను ఉపాధ్యాయులు మరియు సహ విద్యార్థులతో ఆనందంగా పంచుకున్నారు.

# లక్ష్యం ఉంటేనే విజయం విద్యార్థులకు ప్రేరణ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాల కీలక పాత్ర లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.జిల్లాలోని సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి,అభిరామ్, నాగశ్రీ, లాస్య, శివకుమార్ మరియు శృతి వంటి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఉపాధ్యాయులు మరింత సృజ నాత్మకంగా బోధించాలని సూచిం చారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు తదనంతరం అదే రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ క్రమంలో కేంద్రంలోని చిన్నారుల హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. అలాగే వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, కేంద్రంలో శుభ్రతను కాపాడాలని, భోజనాన్ని మంచిగా ఉడకపెట్టి అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందే పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా అదే రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలోని వీధులు, కాలువలు, చెత్త నిర్వహణ విధానం వంటి అంశాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించాలని, ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.అదే విధంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అందరూ కలిసి సమన్వయంతో ఎల్లప్పుడూ కూడా స్వచ్ఛమైన గ్రామ వాతావరణం కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో డీపీఓ యాదగిరి, తహసిల్దార్ కృష్ణయ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో సౌర విద్యుత్ వెలుగులు



అక్కన్నపేట్//మనప్రజాప్రతినిధి మార్చి 11): అక్కన్న పేట మండలంలోని రామవరం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి కి కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది రామవరం గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ నా మన గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గౌర మంత్రిలకు మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది మా గ్రామంలోని అన్ని ఇండ్ల పైన సోలార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండలం ఇన్చార్జి పెద్ద ప్రవీణ్ గారు రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ ఉప సర్పంచ్ లింగాల కనకయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్ ఎండి బషర్ మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం దేవేందర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:రవీందర్ నగర్ గ్రామానికి చెందిన కోడెల నర్సయ్య మంగళవారం రోజు ఉదయం పొలం దగ్గరికి వెళు న్న క్రమంలో రాజీవ్ రహదారి పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మృతుని కుమారుడు, రవీంద్ర నగర్ ఉప సర్పంచ్ కిరణ్ ను బుధవారం రోజు పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట సర్పంచ్ మానస సురేందర్ రావు, అనంతల నరేందర్,కాట అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 2025-26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ 2025 -26 రబీ సీజన్ కు సంబందించిన రైస్ మిల్లర్ల సమావేశం బుధవారం కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, రబీ సీజన్లో సుమారు 4,10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అందుకు అనుగుణంగా మిల్లర్లు తమ రైస్ మిల్లులలో లేదా అవసరమైతే బయట ప్రదేశాలలో కూడా వరి ధాన్యం నిల్వ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ సీజన్ కు అవసరమైన ప్యాడి బస్తాలను (గన్నీలు) మిల్లర్లు రిపేర్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. రబీ 2024-25 మరియు ఖరీఫ్ 2025- 26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేసి సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని మిల్లర్లను కోరారు. జిల్లాలోని అన్ని బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు సీఎంఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో సుమారు 335 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే దించుకొని సంబందిత ట్రక్ షీట్లు వెంటనే సమర్పించాలని మిల్లర్లకు సూచించారు.అలాగే జిల్లాలో గత సీజన్ కు సంబందించిన సీఎంఆర్ డెలివరీలు కొంతమేర పెండింగ్ లో ఉన్నందున వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రాబోయే సీజన్ కు ముందు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ మరియు అవసరమైన ధాన్యం పరిమాణాన్ని లేఖ రూపంలో సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించబడుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు , జిల్లా మేనేజర్ రాము, సివిల్ సప్లై శాఖ సిబ్బంది మరియు జిల్లాలోని సుమారు 40 మంది రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్ వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం డిసెంబర్ 9న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యంరాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి ఒకేసారి 22,500 కోట్లు కేటాయించి దేశ చరిత్రలో రికార్డు సృష్టించాం ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రేపటి నుంచే (గురువారం) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు.పేదల నిసహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

గురువారం మార్చి 12 2026



# సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీపై కబ్జా ఆరోపణలు!




మనప్రజాప్రతినిధి//ఘట్కేసర్:నా ప్లాట్ నాకు కావాలి.. కాలేజీ ముందు బాధితుడి వినూత్న నిరసన!తొమ్మిదేళ్లుగా కాలయాపన.. సెటిల్మెంట్ పేరుతో మేనేజ్మెంట్ డ్రామాలు?విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాసంస్థలు.. అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నాయా? సామాన్యుడి భూమిని నొక్కివేసి ప్రహరీ గోడలు నిర్మించుకున్నాయా? మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లోని సంస్కృతి ఇంజనీరింగ్ అండ్ ఫార్మసీ కళాశాల తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తన ప్లాట్ ను కళాశాల యాజమాన్యం కబ్జా చేసిందంటూ ఓ బాధితుడు రోడ్డెక్కారు. స్వయంగా సర్వే నిర్వహించి, కాలేజీ గేటు ముందే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఘట్కేసర్ కు చెందిన ప్రవీణ్, రవిశంకర్, ఉదయ్ అనే వ్యక్తులు, 2017లో సర్వే నంబర్ 126/1లో 248 గజాల ప్లాట్ ను కొనుగోలు చేశారు. అయితే, ఆ ప్లాట్ ను సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఆక్రమించి, అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించుకుందని బాధితుడు ఆరోపిస్తున్నారు.తన భూమి గురించి అడిగితే.. గత 9 ఏళ్లుగా సెటిల్మెంట్ చేస్తామంటూ కాలేజీ యాజమాన్యం కాలయాపన చేస్తోంది.ఇప్పుడు తీరా అడిగితే అసలు స్పందనే లేకపోవడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి తన భూమిని తనకు అప్పగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.నేను కష్టపడి కొనుక్కున్న ప్లాట్ ను ఈ విద్యాసంస్థ కబ్జా చేసింది. అడిగితే తొమ్మిదేళ్లుగా రేపు మాపు అంటూ తిప్పుకుంటున్నారు. ఇప్పుడు అసలు సమాధానమే చెప్పడం లేదు. చట్టం ప్రకారం నా ప్లాట్ నాకు ఇచ్చే వరకు నేను పోరాడుతానని బాధితుడు వాపోతున్నాడు.

# సర్పంచ్ కు జాతీయ స్థాయిలో అవార్డు




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:జప్తి నాచారం గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి పావని కి జాతీయ స్థాయిలో నిర్వహించిన "సశక్త పంచాయతీ నేత్రి అభియాన్ సమ్మేళన్" లో భాగంగా బుధవారం రోజు ఢీల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో "భిఖన్ సర్పంచ్ అవార్డు" వరించినట్టు కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు, మహిళా సర్పంచ్‌ల సామాజిక సంస్కరణల విభాగంలో భాగంగా గ్రామంలో డ్రగ్స్, మద్యపానానికి వ్యతిరేకంగా చేపట్టిన చర్యలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అందించే ఈ అవార్డును సెంట్రల్ పంచాయతీ రాజ్ మినిస్టర్ ఆర్ఆర్ రంజన్ చేతుల మీదుగా పావని అవార్డు అందుకున్నారు. గ్రామ స్థాయిలో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచే దిశగా ఆమె ప్రారంభించిన ఉద్యమం దేశ స్థాయిలో గుర్తింపు పొందడం సంతోషకరమని, ఈ అవార్డు ద్వారా జప్తి నాచారం గ్రామం మాత్రమే కాకుండా కొండపాక మండలంతో పాటు సిద్ధిపేట జిల్లా ప్రతిష్ఠ జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని,ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి శవం...



మేడ్చల్ జిల్లా: మార్చి 11 మన ప్రజాప్రతినిధి )ఘట్కేసర్ :ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఘట్కేసర్ మైసమ్మ గుట్ట దగ్గర గల వందన హోటల్ ఎదురుగా ఉన్నటువంటి వరంగల్ హైవే డివైడర్ పై ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం కలదని సమాచారం రావడంతో పోలీసు వారు అక్కడికి వెళ్లి చూడగా అట్టి మొగ వ్యక్తి వయస్సు అందాజా 25 సంవత్సరాలు, ఇలాంటి దుస్తులు ధరించకుండా ఉన్నాడు. అట్టి వ్యక్తి గురించి చుట్టుపక్కల విచారించగా అతను గత మూడు రోజుల క్రితం పరిసరాలలో బట్టలు లేకుండా రాత్రి సమయంలో తిరుగుతుండగా చుట్టుపక్కల వాళ్ళు అతనికి బట్టలు ఆహారం ఇచ్చినను అతను తీసుకోలేదు. అతని గురించి వివరాలు అడిగితే ఎలాంటి సమాధానం తెలుపలేదు. మృతుని ఎత్తు 5‘4“, చామను ఛాయా రంగు, ముస్లిం లాగా, అతని శరీరంపై కొన్ని చిన్న చిన్న పాత గాయాలు కనిపిస్తున్నాయి. ఇట్టి విషయంలో పోలీసు వారు న్యూ్రావ్‌తీశీశ్రీ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం దర్యాప్తులో భాగంగా శవంను గాంధీ హాస్పిటల్ మార్చురికి శివ పరీక్ష గూర్చి తరలించడం అయినది. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినచో ఘట్కేసర్ పోలీస్ వారికి సమాచారం తెలియజేయగలరు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 11:కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నచ్చి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థి వడియారం ఏలం,గ్రామ వార్డు సభ్యులు తలారి శ్రీరాములు,బండారి రాములు,వడియారం దుర్గమ్మ కాంగ్రెస్ పార్టీ లో చేరారు వీరికి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు,ఈకార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఎఎంసి డైరెక్టర్ అన్నం ఆంజనేయులు,చేగుంట ఉపసర్పంచ్ రఫీ, గ్రామ నాయకులు ఎర్ర మల్లేశం,ఎర్ర బాలు తదితరులు పాల్గొన్నారు

# పదేండ్ల బాలికపై అత్యాచారయత్నం



మనప్రజాప్రతినిధి//చేగుంట మార్చ్ 11: మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని సికింద్రాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన చేగురి అంజనేయులు పది సంవత్సరాల బాలికపై అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆ విషయం ని గ్రామస్తులు తెలుసుకోవడంతో ఆ యువకుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించి యువకుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు..**

# అంగన్వాడి కేంద్రంలో బాలమేళ కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి కొండపాక(కుకునూరుపల్లి) మండల్:మేదిని పూర్ గ్రామ రైతు వేదికలో బుధవారము అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాలమేళ' ఉత్సవంలో చిన్నారులు ప్రదర్శించిన ఆటపాటలు, ముద్దు ముద్దు మాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల పట్ల నిర్బంధ విద్య అనే ఆనవాళ్లు కనపడకుండా, వారి మానసిక, శారీరక పెరుగుదలకు దోహదం చెందేలా ప్రత్యేక మార్గాన్ని అనుసరిస్తూ, చిన్నారుల సృజనాత్మకతను వెలికితీసేలా ఏర్పాటు చేసిన చార్టులు, బొమ్మల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పౌష్టికాహారం, పరిశుభ్రత తో పాటు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల...



నేరేడుచర్ల:(– మన ప్రజాప్రతినిధి దినపత్రిక): నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం ఎం పి పి ఎస్ స్కూల్లో ఘనంగా పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఎమ్మార్వో ,ఎంఈఓ, విద్యాశాఖ అధికారులుగా, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా మాత్రమే కాకుండా ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులుగా రాజకీయ నాయకులుగా పలు రకాల బాధ్యతలను ఒక్కరోజు విధులను నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందమల్ల వెంకన్న మాట్లాడుతూ ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు మీ పాత్రలను భవిష్యత్తులో వారి జీవితంలో ఒక కలగానే ఉండిపోకుండా నిజంగా నెరవేర్చుకునేలా ఎదగాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పొన్నం రవికుమార్ మలిగిరెడ్డి అలివేలమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది అనంతరం బహుమతులు అందించడం జరిగింది.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు





హుస్నాబాద్ మార్చి.//మన ప్రజాప్రతినిధి. 11: ఆచార సాంప్రదా యాలను పాటిస్తూ, యూనిటీగా ఉండి ఆదర్శంగా నిలుస్తున్న బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారుబుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బంజారా భవన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ బంజారాలతో కలిసి బంజారా సాంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాల్లో పాల్గొని బంజారాలతో కలిసి బంజారా నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం అనంతపురం జిల్లాలో జన్మించి బంజారా జాతిని ఏకం చేసిన కారణజన్ముడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు అని వారి ఆశీషులతో అందరి సంక్షేమనికి కృషిచేస్తానన్నారు. సుమారు 12 కోట్ల మంది బంజారాలు ఎక్కడున్నా ఒకే, భాష, సంస్కృతీ, సంప్రదాయాలను పాటిస్తూ ఐక్యంగా జీవించడం గొప్పవిషయమని అభినందించారు. వచ్చే సంవత్సరం నుండి సంత్ సేవాలాల్ జయంతిని 15 ఫిబ్రవరి రోజే హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అసంపూర్తి గా ఉన్నా బంజారా భవన్ నిర్మానాన్ని పూర్తి చేసే భాద్యత నాదే నని తెలిపారు. రాజకీయాలకతీతంగా సంఘ ఐక్యతతో సమస్యలను పరిష్కరించు కునుటకు కలిసి రావాలని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం జిల్లా సరిహద్దులను మార్చినప్పుడు హుస్నాబాద్ ప్రాంత ప్రజల కోరిక మేరకు ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా కుల పెద్దలు, బంజారా మహిళలు, బంజారా యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.